# ఫాల్కన్

వయస్మూర్తి



ఆ రోజు ప్రొద్దున్న -

ఆకాశం నిర్మలంగా ఉంది.

గాలి చల్లచల్లగా, మెల్లగా వీస్తోంది.

వాతావరణం నిశ్శబ్దంగా వుంది,

వీటిని నిద్రాభంగం చేస్తున్నానన్నట్టు అపుడే డయిలీ పేపరు వచ్చింది.

ఆ పాన్‌షాపు ముందు ఆవరణ అంతా క్రిక్కిరిసి ప్రజతో కిటకిటలాడుతూంది.

వాళ్ళలో ఏదో త్రొక్కిస బయలుదేరింది,

మనిషిని మనిషి తోసుకుంటున్నారు.

ఆ ప్రజల్లో ఏదో ఇమిడీకృతమైన ఆతృత, ఆంగారు, సస్పెన్సు అవ్యక్తమవుతూ వుంది.

ఇంతకీ అసలు విశేషం...!

ఏదో హర్యానా లాటరీ ఫలితాలు పేపరులోపడి వట్టుంది.

"అయ్యా! గురువుగారూ: కాస్త ఈ నంబరు చూస్తారా...!"

"సార్! సార్! సి. 55044 నెంబరు చూద్దురూ...?"

"ఒరేయ్! మూర్తి! నా బి. త్రిబుల్‌ఫోర్ జీరోవన్ చూశరా బాబూ...?"

"ఏ వోయ్ రామ్మూర్తీ! నా నెంబరిచ్చాగా. ఏమయింది...?"

పాపం అందరికి నో... సారీ విని కాస్త ఓపిగగా చూస్తూ తెలియ బరుస్తున్నాడు ఆ పేపరు చూస్తున్న ఆసామి. వివరాలను తెల్సుకుంటూ అందరూ ఉస్సూరుమంటూ బ్యాకవుతున్నారు. జనం వస్తూ పోతున్నారు.

ఈ లోగా... ఒకతను అంటే ముప్పై అయి దేండ్లుంటా యేమొ - తన నెంబర్ సిప్పుని ఇస్తూ "ఇది కాస్త చూడండి సార్!" అన్నాడు. ఆ నెంబరు చూసిన ఆసామి తన ప్రక్కవాళ్ళతో గుసగుస లాడాడు. తిరిగి వాళ్లందరిలో "గుస గుసలు" బయలు దేరాయి.

"ఏవండోయ్! ఫస్టు ప్రైజ్!" ఆ సామి.

"ఉష్! గట్టిగా అనకండి! ఆయనకి హార్టు ఫెయిలవ్వొచ్చు" మరొకడు.

"అవును. ఒకటా! రెండా! పదిలక్షలుగా ..." ఇంకొకడు.

"ఏమయిందండీ! చెప్పరేం? అలా మౌనంగా వూరుకొన్నారేం? కాస్త చికాకుగా చూస్తూ ఏదో ఆతృత కనబరుస్తూ" అడిగాడతను.

"ఇంకేం చెప్పమంటారు. మీకు పేలిపో యింది"

"పేలడమా ...!"

"అదే! పది లక్షలు!"

అంతే!

అతను ఆశ్చర్యపోయే ముందు అచ్చటి జనమే ఆశ్చర్య పోతూంది.

"అరెరె! పాపం ఎంత దూరం నుంచి నడిచి వచ్చారో! వోయ్! రాముడూ! ఓ గోల్డ్‌స్పాట్ ఇలా ఇమ్మా!" అదందుకుంటూ ఒకడు అతని కందించాడు.

ఈలోగా అతని స్నేహితులు గోలెడ్తూ విలవిల మంటూ ఊడిపడ్డారు.

"ఓయ్ రిక్షా!" అంటూ పిల్చాడొకడు.

"ఎక్కు మామా! బండెక్కు మామా!" అని రిక్షాదాకా నడిపించాడొకడు.

"ఒరేయ్ సన్నాసీ! ఒట్టి పార్టీ ఏమీ కుదరదు. కాశ్మీర్ కే ప్రోగ్రాం..."

"అక్కడి కెందుకోయ్! అటు వెళ్తే పాకిస్తాన్ తుపాకులు తగులుతుంటాయి. చక్కగా మద్రాసు పోదాం!"

ఛద్! సాంబారుగాళ్లని చూడడానికా! నో నో సింపుల్‌గా హైదరాబాద్ పోదాం!"

"అటా! అదెప్పుడైనా చూడవచ్చు. బదరీనాథ్, రామేశ్వరం మున్నగు పుణ్యక్షేత్రాలు దర్శిస్తే ముక్తి, మోక్షం వస్తుందోయ్!"

"నీవింకా బి. సి. లో వున్నావు. ఈ రోజుల్లో పుణ్యక్షేత్రాలేవిటి? నాన్‌సెన్స్. పరిమిషన్ తీసుకొని చక్కగా జపాన్ వెళ్ళి. "టోక్యో" చూస్తే బావుంటుంది"

ఇలా తలోకరు ఒక్కొక్క వుద్దేశ్యాన్ని వ్యక్త పరుస్తున్నారు.

"ఇంటిదాకా నడచివెళ్ళి టికెట్ తెచ్చుకోవడం ఎంటి బాబూ! చక్కగా రిక్షాలోనే బయలుదేరండి. వెధవది ఈ వూళ్ళో ఒక్కటాక్సీ అయినా ఏడిస్తే గదా! వట్టి పల్లగాడు దిబ్బ. ఎప్పటికి వూరు బాగుపడుతుందో ఏమో!" అతని మొహం చూస్తే చాలు ఏవీ నా బాకీ అని తిరిగే షావుకార్లు ఆ రిక్షా చుట్టూరా తిరుగుతూ, మూగుతూ అతి కులాసాగా

(తరుగతా 54 వ పేజీలో)

పిలిపిస్తా!" రంగి గోడకు చేరగిలబడింది. ఏడి కావ్! లే! కామయ్య గూటిలోని దీపాన్ని చేత్తో ఆర్పేశాడు. నోరెత్తి కేకపెటబోతున్న రంగిపై పడి పీకపట్టుకొని క్రిందపడవేశాడు. కామయ్య కబంధ హస్తాలురంగిమెడచుట్టూ బిగుసుకున్నాయి. శరీరంలోని భాగాల్ని చీల్చుకు తింటూంటే గిల గిలా కొట్టుకునే కోడిపిల్లలా రంగి కామయ్య చేతుల్లో గిజ గిజా తన్నుకుంటోంది. కొంత సేప టికి ఏమయిందో ఏమో మాట్లాడలేక కాళ్ళు తన్ను కుంటూ 'మావా' అంటూ మూలిగింది. అచేతనంగా పడి, తన శరీరంపై దాడి చేస్తున్న కామయ్యను ఎదిరించలేక వెక్కి వెక్కి ఏడుస్తోంది. అంతే చీకటిలో దౌర్జన్యం విజయతాండవం చేసింది. కామం బుసలుకొట్టి ఓ ఆడపడుచును కాటేసింది. దిక్కులేని పక్షి ఒకటి దారుణమైన దెబ్బతగిలి కొన ఊపిరితో కొట్టుకుంటోంది. కోర్కె తీరిన కామయ్య తలుపు తీసుకొని తృప్తిగా చీకటిలో కలిసి పోయాడు.

* * *

తృప్తిగా హోటల్లో భోంచేసి తాను చూసిన మొదటి ఆట సినిమా దృశ్యాన్ని నెమరు వేసు కుంటూ బండిదగ్గరకు నడిచాడు రాజయ్య. సిని మాలో, ఒంటరిగా ఉన్న ఆడదాన్ని నానా హింస లు పెట్టి ఆమె భర్తజాడ తెలుసుకోవడం కోసం ఆమెను చివరకు దారుణంగా హత్యచేసిన భయంకరరూపం రాజయ్య కళ్ళముందు మెదిలింది. దానితోబాటు నిన్నరాత్రి సీతాల్ని తను బంధించి కామయ్య కప్పచెప్పడం గుర్తుకొచ్చింది. సినిమాలో లాంటి పనే తనకు లేదా ఏం ఖర్మ? అనుకున్నాడు రాజయ్య. తనలాగే తన రంగిని ఒంటరిగా ఉండటం చూసి ఎవరైనా... రంగి జ్ఞాపకం రావడంతో రాజయ్య పెనుగాలికి ఊగిస లాడే వటవృక్షంలా చలించిపోయాడు దాంతోపాటు తను బస్తీకెళ్తానంటే రంగిభయంతో పలికిన మాటలు జ్ఞాపకమొచ్చినయి.

పొద్దున సుబ్బొచ్చేదాకా. బిక్కు బిక్కు మంటూ ఉండాలి. నాకసలే చచ్చేటంత భయం. పోని నేనూ రానా బస్తీకి "రంగి గారాలుగా గుణి సింది.

ఎందుకే! తను విసుక్కున్నాడు. వెంటనే ధైర్యం చెప్పాడు.

ఏమో! మావా! నీ కోసం నిద్రపోకుండా కళ్ళల్లో దీపాలెట్టుకొని ఎదురు చూస్తా! "రంగిని వదిలి బయలెళ్ళాడతను. కళ్ళల్లో మెదుల్తున్న రంగిని తలుచుకుంటూ ఎడ్లను లేపి బండి కట్టాడు. ఉత్సాహంతో బండితోలి ఊరి పొలిమేరల్ని చేరుకున్నాడు రాజయ్య. ఊరంతా నిశ్శబ్దం వాతావరణంలో నిద్రపోతూంది. ఊరి ముందు శ్మశానంలో సీతాల్ని దహనం చేసిన కళేబరం ఇంకా పుల్లల్ని ప్పటంట్లో కి కొరవుతోంది మనిషి చేసిన పాపాలు మరో జన్మెత్తి అనుభవిస్తాడంటారు! నిజమా! అబద్ధమా!" రాజయ్య మనస్సు కాష్ఠపు తాత్వికదృష్టితో తారట్లాడింది బండిని కామయ్య ఎదుపుల దొడ్డి దగ్గర నిలిపి ఎడ్లల్ని విప్పేశాడు. అర్ధరాత్రిలో దొరను నిద్రలేపడమెందు కని తిన్నగా ఇంటివైపు నడిచాడు. ఇంటిముం దంతా చీకటిగా వుంది. తలుపు తీసి వుండటం చూసి రాజయ్య "రంగీ" అంటూ పిలిచాడు. సమా ధానంగా సన్నని మూలుగు వినిపించింది. "రంగీ! ఏటయిందే? ఎక్కడున్నావ్?" రాజయ్య జేబు లోని అగ్గిపెట్టె తీసి గూట్లోని దీపం వెలిగించాడు. చమురు దీపం వెలుతుర్లో నక్కలు పీక్కుతిన్న శవంలాపడి మూలుగుతున్న రంగిని చూసి దిక్కు లదిరేలా "రంగీ" అంటూ అరిచాడు. ముక్క ముక్కలుగా చీలికైన బట్టలు, ఒంటినిండా గాట్లు, ఉబ్బిపోయిన మెడ, చెల్లాచెదురుగా పడి భయంక రంగా వున్న జుట్టు. రాజయ్య కళ్ళు బైర్లు క్రమ్మాయి. ఒంటినిండా ఎవరో వెయ్యి గునపాలు గుచ్చుతున్నట్టనిపించింది.

"రంగీ! రంగీ!" భోరుమంటూ రాజయ్య రంగిపై పడిపోయాడు. "ఎవడే వాడు? ఆడి నెత్తురు తాగుతా! ముక్కముక్కలుగా చిత్రవధ చేస్తా. రంగీ... చెప్పు రంగీ!" రాజయ్యలో ఉద్రేకం, ఆవేశం వేయి పడగలెత్తి బుసలు కొట్టాయి ప్రతీకారం రాజయ్యలో ప్రజ్వలించింది. రాజయ్య కేకలకు చుట్టుపక్కలవాళ్ళు మేల్కొని ఇంటిముందు చేరారు.

మావా "లోతైన నూతినుండి వినబడు తున్నట్టుంది ఆ స్వరం. నే నెత్తే ఇన్నాపుకాదు. మేక వన్నెపులి. మీ దొర కామయ్య" రంగితల ప్రక్కకు వాల్చేసింది రంగి! పిడుగు పడినట్లైనాడు రాజయ్య "కామయ్య దొర!" రాజయ్య కళ్ళలో అగ్నిగోళాలు ప్రజ్వలిస్తున్నాయి. ఆరని మంటలు రాజయ్యను దహించి వేస్తున్నాయ్! పళ్ళు పటపట మని కొరుకుతూ మూలనున్న గొడ్డలితో పరుగు పెట్టాడు రాజయ్య!

ఒరేయ్! కామయ్యా! నిన్నెనమ్మి - నువ్వు చెయ్యమన్న పనల్లా పాప పుణ్యాలను విడిచి పెట్టి చేసినందుకా నాకీ ప్రతిఫలం! నిన్నో మహారాజులా గౌరవించి, నువ్వాడిన ఆటకల్లా ఆటబొమ్మలా ఆడినందుకా నాకీ ప్రతిఫలం! న్యాయం, ధర్మం విడిచి రాక్షసుడిలా ఎందరెందర్నో బలిచేసి నీకోర్కెలు తీర్చినందుకా నాకీ ప్రతిఫలం. నీ నిజ స్వరూపం తెలియక, నీ తీపి మాటలలో ఇంతటి స్వార్థం నీ ప్రేమ పలుకుల్లో ఇంతటి విషం ఉన్నాయని తెలిసికొనలేక నేను నా సర్వస్వాన్ని పోగొట్టుకున్నాను. ఒరేయ్! నీ వెచ్చని రక్తం త్రాగుతారా! ఒరేయ్ కామయ్యా!" రాజయ్య మనసు దావానలంలా రగుల్కొని మండిపోతుంది ఒళ్ళు తెలియని ఆవేశంతో చీకటిలో కామయ్య దూరాన్ని కళ్ళలో నింపుకొని పరుగు పెడుతున్నాడు తనని ఉద్వేగంతో పరుగుపెడుతున్న రాజయ్య కాలిపై జరజరమని ప్రాకిన జీవాన్ని గమనించ లేక పోయాడు పాపం.

"ఒరేయ్! కామయ్యా! నిజమేనా! నే చేసిన పాపాలకు అంతులేదు పాప పుణ్యాల కర్థం తెలియక, అహంతో, అజ్ఞానంలో నా కళ్ళు నేనే పొడుచుకున్నాను నే చేసిన పాపం నన్నే కొట్టింది నా రంగిని దూరం చేసింది." రాజయ్యలో మరో రూపం మొగ్గతొడిగింది చేతిలో గొడ్డలితో రుద్ర మూర్తిలాపచ్చి పాటినిండా పరుగులు పరుగెత్తి "ఒరేయ్! కామయ్యా అంటూ గేటుముందు బడిపోయిన రాజయ్యను చూసి ఒక్కడుగు వెనక్కి వేశాడు అత్తవారింటికి బయల్దేరి పోతున్న కామయ్య.

★

# ఫ్లాష్

[12 వ పేజీ తరువాయి]

మాట్లాడుతున్నారు.

"పదిలక్షల బాబుగారికే జిందాబాద్" అనిలేబరు సరుకంతా తమకేమయినా దొరకబోదా అని తమ నోర్లని ఉపయోగిస్తున్నారు.

ఓ సినీస్టార్ వచ్చినంత సందడిగా వుంది వాళ్ళకి. రిక్షాతో పాటు అందరూ కదిలారు. రిక్షా వాడు బలే హుషారుగా పోనిస్తున్నాడు బండిని. అలా ఆ రిక్షా కనుమరుగై పోయింది.

'ఈ పూళ్ళో లాటరీలు పేలుతున్నాయి. తనూ ఓ టికెట్టు తీసుకుంటే ఋణమో, పణమో ముట్ట బోదా' అని బస్సు దిగా దొకడు. ఆ పాన్ షాపు వద్దే కిళ్ళీ వేసుకుంటూ అడిగాడు యిలా -

"ఇప్పటనే లాటరీ పేలిందట. ఇంతకీ ఎవరు? ఎవరా అదృష్ట జాతకుడు?'

"అయ్యో! అతని సంగతి మీకింకా తెలియదా?" ఆశ్చర్యపోయాడు కిళ్ళీషాపు రాముడు.

"ఉండవయ్యా! నీవేం చెప్పక్కర్లే...! ఆ సంగతి నేచెబుతా. కాబోయే లక్షాధికారి అని గోల్డ్ స్పాట్ తెప్పించి యిచ్చి మర్యాద చేశా..."

షాపువార్లు ప్రవేశిస్తూ :

అబ్బే! మీ రాగండి. మాకు ఎంతగా లేకు న్నా లక్షాధికారి స్నేహం వుంటే చాలని - తిరిగి మాకు అప్పులు దొరుకుతాయని మా ప్రయాణాన్ని సహితం ఆపుకొని అతన్ని ఇంటిదాకా సాగనం పాము. కాని...

ఇంతలో 'పది లక్షల రాముడు' గారి అతి ముఖ్య సన్నిహితులు, ఆప్తులు, ఆపద్బాంధవులు కొంత మంది ఇసుకలా రాలుతూ వచ్చారు.

"అయ్యో బాబా! వాడట బస్సులోనే పేపర్ చూసేసి ఆ వెధవ ఫస్టుప్రైజ్ నెంబరు నోట్ చేసి ఏమీ తెలియనట్టు చూస్తున్నాడట. మా అశలన్నీ అడియాశలు చేసేశాడు. మేమెంతో కష్టపడి విక్స్ చేసుకొన్న ప్రోగ్రామ్సన్నీ గాలిలో ఎగిరిపోయాయి. ఆఖరికి మా కలలన్నీ కల్లలై పోయాయి దొంగ గాడిద, అడ్డగాడిద, వాడు నిజంగా గాడిద కొడుకే. ఇంతా చూస్తే వాడి దగ్గర టిక్కెట్టూ లేదు, గిక్కెట్టూ లేదు. యూస్ లెస్ ఫెలో". ఉస్సూరు మంటూ ఏడిపించసాగారు.

★